ఎమ్మెల్యే గారూ.... ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ ఇదేనా

14 హెల్త్ సబ్ సెంటర్లు శిథిలావస్థకు చేరుకున్నా పట్టవా..
ప్రజలు పాము కాటుకు , కుక్క కాటుకు గురైతే పక్క నియోజకవర్గానికి వెళ్లవలసిందే నా..
పులివర్తి సుధా రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని 14 ఆరోగ్య ఉప కేంద్రాలు శిథిలావస్థకు చేరుకున్నా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కనబడటం లేదని ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ ఇదేనా అంటూ చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సతీమణి పులివర్తి సుధా రెడ్డి ఎమ్మెల్యే ను సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ బందార్ల పల్లి, ఊటు వంక గ్రామాలలోపులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ.అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల పాటు ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా ఎన్నికల సమీపిస్తున్నాయని ఇప్పుడు హడావిడిగా టెంట్లు వేసుకొని ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఆరోగ్య ఉప కేంద్రాలను పట్టించుకుని మరమ్మతులు చేసి ఉన్నట్లయితే ఇటువంటి ఆరోగ్య పరీక్షలను పక్కా భవనాలలో నిర్వహించే అవకాశం ఉండేదన్నారు. తుడా నిధులు వెచ్చించి ఇప్పుడు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు కేవలం ఎమ్మెల్యే ప్రచారం కోసం తప్ప ప్రజల కోసం కాదని వీటి వలన ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు.మండలంలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా వాటిలో తగిన సిబ్బంది కానీ సరైన మందులు కానీ లేవని ప్రజలు పాముకాటుకు, కుక్క కాటుకు గురి అయినట్లయితే పూతలపట్టు నియోజకవర్గం లోని వి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి పరిగెత్తాల్సిన దుస్థితి నెలకొన్నద న్నారు. నిజంగా పేదల ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నట్లయితే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచి డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా డ్రైనేజీల లో మురుగునీరు పేరుకుపోయిందని వీటిని పరిశుభ్రం చేయకపోవడం వల్ల దోమలు పెరిగి ప్రజలు వ్యాధులు బారిన పడతారని ఇటువంటి వాటిని పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. ఇకనైనా స్పందించి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే ఊటు వంకకు వెళ్లే రహదారి సమస్య పరిష్కరించాలని చాలా కాలం క్రితం కంకర వేసి వదిలేసారని దీనిపై వెళ్లాలంటే గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే రహదారి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు ప్రధాన కార్యదర్శి పల్గుణ కుమార్ నాయకులు వెంకటేష్ బాబు, రావిళ్ల మోహన్, ప్రసాద్ రావు , వి వి చౌదరి ,రఘునాథ నాయుడు ,పురుషోత్తమనాయుడు, చలపతి, సావిత్రి, విజయలక్ష్మి ,రాజ్యలక్ష్మి,అరుణ,వరలక్ష్మి పాల్గొన్నారు.

చంద్రగిరి ఐపీఎల్ క్రికెట్ టోర్నీలో సిక్సుల మోత..!

- బౌండరీలు దాటుతున్న బంతులు - మైదానంలో క్రీడాకారుల సందడి
- క్రీడాకారులతో మమేకమైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ధ్యేయంగా చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిర్వహించే వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ లో గ్రామీణ క్రీడాకారులు సిక్సర్ల మోత మోగిస్తున్నారు. బంతులను బౌండరీలు దాటిస్తూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు.చూడడానికి పల్లెటూరి కుర్రాళ్లు.. అయినా చిచ్చర పిడుగులమని నిరూపించారు. బ్యాట్ చేతబట్టి మైదానంలోకి దిగిన యువకులు పరుగుల వర్షం కురిపిస్తూ స్కోర్ బోర్డును అమాంతం పెంచేశారు. బౌలర్లు వరుస వికెట్లు తీస్తూ మ్యాచ్ లను ఉత్కంఠతకు మళ్లించారు. ఆరవ రోజు శుక్రవారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో ఎలాంటి సమస్యలకు తావు లేకుండా నిర్వాహకులు విజయవంతం చేశారు.చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మలగుంట వేదికగా జరుగుతున్న వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ కు క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముందుగా నిర్ణయించిన సమయంకు క్రీడాకారులు మైదానంకు చేరుకుని తమకు కేటాయించిన గ్రౌండ్లలో పోటీకి సిద్ధమవుతున్నారు. ఇరు జట్లు పోటీకి సిద్ధమవగానే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ప్రతి క్రీడాకారున్ని పరిచయం చేసుకుని కిట్లు పంపిణీ చేస్తున్నారు. అనంతరం టాస్ వేసి ఆటను ప్రారంభం చేస్తారు. ఆ తర్వాత గెలిచిన వారికి ట్రోఫీలు ఇవ్వడం, పరాజయం చెందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్ లు ఇచ్చి నిరాశ చెందవద్దని మరింత ఉత్సాహంగా ప్రాక్టీస్ చేయాలని ప్రోత్సహిస్తున్నారు. ఆట గాళ్లతో కిక్కిరిసిన క్రీడామైదానంఒకే చోట క్రికెట్ ఆడేందుకు అవసరమైన వసతులతో 16 క్రీడా మైదానాలు ఏర్పాటు చేయగా 13 మైదానాల్లో ఆటలు ఆడేందుకు క్రీడా కారులు వచ్చారు. ఒక రోజుకు ఒక్కో మైదానంలో నాలుగు మ్యాచ్ లను నిర్వహించేలా నిర్దేశించడంతో క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో తుమ్మలగుంట క్రీడా మైదానం ఆటగాళ్లు, క్రికెట్ చూసేందుకు వచ్చే ప్రేక్షకులతో నిండిపోయింది. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ క్రీడా మైదానంలో జన సందడి తగ్గలేదు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ లు సాయంత్రం 5.30 గంటలకు ముగిశాయి. మొత్తం 13 గ్రౌండ్లలో 52 మ్యాచ్ లను నిర్వహించగా 26 జట్లు విజయం సాధించాయి. విజేతలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ట్రోఫీలను అందించారు.

విజ్ఞానం కోసమే వేసవి శిక్షణ తరగతులు

జిల్లా గ్రంథాలయాల చైర్పర్సన్ దుంతు శారద

విశాలాంధ్ర - గూడూరు : వేసవి సెలవులలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయనిఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సివిసి పార్కులో ఉన్న గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. రికార్డ్ అసిస్టెంట్ వేణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, యోగా, డ్రాయింగ్ వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. చిన్నారులకు చదువుతోనే విజ్ఞానం పెరుగుతుందన్నారు. సృజనాత్మకత, జ్ఞాపకశక్తి, శారీరక అభివృద్ధి, బుద్ధి వికాసం, గణిత అభివృద్ధి అనే అంశాలు విద్యార్థులకు అందించాలన్న ఉద్దేశంతోనే ఈ నెల 8 నుండి జూన్ 12వ తేదీ వరకూ ఈ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ గ్రంథాలయాలతో దేశ నాయకుల చరిత్రలు, రామాయణం, మహాభారతం, భాగవతం, పంచతంత్ర కథలు, చందమామ, బుజ్జాయి వంటి కథల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటి నుంచి విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కథలో ఉన్న నీతిని గ్రహించి మంచి మార్గంలో విద్యార్థులు పయనించవచ్చన్నారు. విద్యార్థులు వేసవి సెలవులలో టీవీలు, స్మార్ట్ ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయించకూడదన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలతో ఆటలు, పాటలు, వినోదాన్ని పెంపొందించే అనేక అంశాలపై జ్ఞానం పొందవచ్చన్నారు. జిల్లా గ్రంథాలయాల కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 61 గ్రంథాలయాలు ఉన్నాయని, వాటిలో ఏ గ్రేడ్ కింద గూడూరు, కావలి, నెల్లూరు, బి గ్రేడ్ కింద వెంకటగిరి, ఆత్మకూరు, రాపూరు, ఉదయగిరి, సంగం, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు ఉన్నాయని, సి గ్రేడ్ కింద మరో 51 గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. పంచాయితీ, గూడూరు మున్సిపాలిటీల నుండి గ్రంథాలయాలకు ఒక్క కోటి 34 లక్ష రూపాయలు పన్ను బకాయిలు రావాల్సి ఉందన్నారు. బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆ నగదుతో గ్రంథాలయాలలో కంప్యూటర్లు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు, ఆట వస్తువులు, ఏసీ, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది వెలుగులేటి నాగేంద్రరావు చిరంజీవి, ప్రసాద్ పాల్గొన్నారు.

చెరువులో నీరు తోడితే నష్టపోతాం

సీపీఐ ఆధ్వర్యంలో బూదనం రైతుల నిరసన

విశాలాంధ్ర - గూడూరు : చిల్లకూరు మండలం బూదనం చెరువులో నీరు తోడేస్తే నష్టాల బారినపడుతామని ఆ గ్రామ రైతులు శుక్రవారం ఆసబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ మాట్లాడుతూ చిల్లకూరు మండలం బూదనం చెరువు ఆయకట్టును నమ్ముకుని రైతులు సుమారు వంద ఎకరాలలో వరి పైరు వేసిఉన్నారని, ప్రస్తుతం చెరువు కట్ట మరమ్మతుల పేరుతో చెరువులోని సాగునీటిని తోడేస్తున్నారని దీంతో వరి నారు వేసిన వంద ఎకరాల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈ సమస్యను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆర్డీఓ కిరణ్ కుమార్ తహశీల్దార్ అజ్మతుల్లా ఖాన్ తో చరవాణిలో మాట్లాడారు. సమస్య పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బూదనం గ్రామ రైతులు భాస్కర్, శ్రీకాంత్, వెంకట రమణయ్య, ప్రకాష్, పుల్లయ్య, సుధాకర్ రెడ్డి, శీనయ్య, నాగరాజు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు: మంత్రి రోజా
వాలంటీర్లు ప్రజాసేవలో ఆత్మ సంతృప్తితో పని చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, వాలం టీర్లు సేవలు వెలకట్టలేనివి అని, వాలంటీర్లు సంక్షేమ సేవకులని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీమతి ఆర్ కే రోజా అన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ 15 ఆగష్టు 2019 వ తారీఖున ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మ కంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వరుసగా మూడో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇంతటి మంచి వాలంటీర్ వ్యవస్థ గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఏర్పాటు ఎక్కడా లేనే లేదని, గ్రామంలో ప్రజల ముంగిటకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అందించ టలో వాలంటీర్లు కృషి చేస్తు న్నారని వారి సేవలకు వెలకట్ట లేమని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని, వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో ఆత్మసంతృప్తి కోసం పనిచేయాలని హితవు తెలిపారు. జిల్లాలో సేవా మిత్రకు 10751 , సేవరత్నకు 215, సేవా వజ్ర కు 35 మొత్తం 11001 మంది వాలంటీర్లు వారు అందించిన ఉత్తమ సేవలకు గాను సత్కారాలు పొందనున్నారని, అందులో నేడు జిల్లా స్థాయిలో కొంత మందికి సేవ మిత్ర, రత్న , వజ్ర సన్మానాలు పురస్కారాలు అందచేస్తున్నామని, నియోజక వర్గ పరిధిలోని మండలాల్లో, వార్డు స్థాయిలలో పది రోజుల పాటు ఈ పురస్కార కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

రీ సర్వే సద్వినియోగం చేసుకోండి : తాసిల్దార్

విశాలాంధ్ర - పెళ్ళకూరు:- మండలంలోని అర్థమాల పంచాయతీ ఆర్లపాడు గ్రామ నందు ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం సర్పంచ్ సుబ్బరామయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగినది. పెళ్లకూరు మండల తాసిల్దార్ రామయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో497 ఎకరాల 78 సెంట్లు భూమికి సంబంధించి రీ సర్వేలో హ క్కు దారులుగా గుర్తించబడిన వారి విషయంలో ఏవైనా అభ్యంతరాలు, ఆక్షాపను ఉన్నచో తెలియచేయాలని వారి పేర్లు చదివి వినిపించడం జరిగినది, అందులో భాగంగా వారసత్వము అగ్రి మెంట్స్(సాదా బైనామా) ఆస్తులకు సంబంధించి అర్జీలు స్వీకరించడం జరిగినది. తాసిల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్య ఉంటే తమ దగ్గరికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తాసిల్దార్ రామయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో సుధాకర్, వీఆర్ఏ, పంచాయతీ సెక్రెటరీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలం

విశాలాంధ్ర - వెంకటగిరి: ఆడబిడ్డలకు అండగా అంటూ ఈరోజు వెంకటగిరి టౌన్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా వున్న బిల్డింగ్ నందు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలోఆడబిడ్డలకు అండగా ఉండటంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జయ లక్ష్మి విమర్శించారు.. ఢిల్లీలో జరుగుతున్న మహిళా రెజ్లర్ల ఉద్యమానికి మద్దతుగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో19-5-2023 న తేదీన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశానికి ఎన్నో పతకాలను సాధించి, గౌరవాన్ని పెంచిన మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల నుంచి మహిళా రెజ్లర్లు లో ఢిల్లీలో శాంతియుతంగా పోరాటం సాగిస్తున్నప్పటికి కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఖాళీ ఉంటున్న నరేంద్ర మోడీకి ఆడబిడ్డలతో మాట్లాడేందుకు తీరిక దొరకడం లేదా అంటూ ప్రశ్నించారు. అదేవి ధంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి నదియా మాట్లాడుతూ బేటి బచావో భేటీ పడావో నినాదం ప్రకటనలకే పరిమితమైనది తప్ప ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.. దేశానికి ఎన్నో కీర్తి ప్రతిష్టల్ని తీసుకొచ్చిన రెజ్లర్లు ఇలా రోడ్డు పైకి రావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ. అంకయ్య నాయకులు కల్లూరు జాన్,బాలాజీ మరికొందరు మహిళలు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో అందరూ నడవాలి

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో అందరూ నడవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి జనార్ధన్ అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని సత్యవేడు మండలంలోని మదనంబేడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో ఆదర్శ రాజకీయ ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య గారి జీవితం నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య గారు తన చిన్ననాటి నుండి అనేక కూలి పోరాటాలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో దున్నేవాడికి భూమి పంచాలని,నినాదంతో పనిచేశారని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నిజాం దొరలను ఎదిరించి పది లక్షల ఎకరాలు భూములను పేదలకు పెంచిన చరిత్ర సుందరయ్యదని ప్రస్తావించడం జరిగింది.సమాజం లోని ప్రజలందరూ తన బిడ్డలుగా భావించి తనకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకున్న మహనీయుడు సుందరయ్య అని కొనియాడారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అరుణాచలం మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి జరుగుతున్న గ్రామాలలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో వ్యవసాయ రంగం నుండి ఇతర రంగాలకు వలస కార్మికులుగా గ్రామీణ శ్రామికులుగా వేలాది మంది మారుతున్నారని అలాంటివారికి ఉపాధి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అంతకుమునుపు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మదనంబేడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏర్పాటు చేసి బోర్డు ఆవిష్కరించారు.భవన ని ర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రమేష్, సంఘం నాయకులు భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు బాబు కార్యదర్శి తిరుమలరెడ్డి మదనం బేడు సంఘం అధ్యక్షులు యేసయ్య కార్యదర్శి మణికంఠ సభ్యులు మునుస్వామి, మణి శరవణ, ఏకాంబరం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కమ్యూనిస్టు అగ్రనేత పుచ్చలపల్లి 38వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం తిరుచానూరు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రజెండా ఎగరవేసి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయచంద్ర, కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ సంపన్న వర్గాలలో పుట్టి పెరిగి పేదల అభ్యున్నతి కోసం తన చిన్ననాటి నుంచే పనిచేయడం జరిగిందన్నారు. ప్రజల జీవితం కోసం బిడ్డల సైతం వద్దనుకున్న ధన్య జీవి.20 సంవత్సరాలు పాటు పార్లమెంటు శాసనసభల్లో ఉన్నప్పటికీ కూడా ప్రజా సమస్యల పైన నినదించిన వ్యక్తి సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యల పైన నిరంతరం కూడా పోరాటం నిర్వహించిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య.తెలంగాణ సాయుధ పోరాటంలో బచ్చాన్ దొరా నీ కాలు మొక్కుతానని బందూక్ లు పట్టించిన సాయుధ పోరాటం నడిపినటువంటి అమరవీరుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యఆయన జీవితం ప్రజలకు ఆదర్శం అలాంటి మహోన్నత వ్యక్తి ఆశయాల కోసం చివరి వరకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్,సూర్య లు పాల్గొన్నారు.

9వ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయండి

నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షుడు సుఖదేవ్ స్వామి పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో జూన్ 24న నిర్వహించనున్న 9వ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షుడు సుఖదేవ్ స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న ఇస్కాన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో 9వ సారి జగన్నాథ రథయాత్ర నిర్వహించనుండడం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈ రథయాత్రకు అమెరికా నుండి సీనియర్ డివోటి బసుఘోష్ దాస్, ఇస్కాన్ జీబీసీ ఛైర్మన్ రేవతీరమణ్, వివిధ రాష్ట్రాల నుండి డిఓటీలు హాజరుకానున్నట్లు తెలిపారు. భగవద్గీత పఠనం, భగవన్నామ స్మరణతో ప్రశాంత జీవనాన్ని గడపవచ్చన్నారు. సభ్యత, సంస్కృతి, సనాతన ధర్మ పద్ధతులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 9వ జగన్నాథ రథయాత్ర ను గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు. గూడూరు ఇస్కాన్ ఇన్ చార్జ్ బలభద్ర గోపదాస్ మాట్లాడుతూ రథయాత్ర నారాయణమ్మ వీధి నుండి ప్రారంభమై బజారువీధి, కుమ్మరవీధి, పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించి డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలుకు చేరుకుంటుందన్నారు. పూరికి వెళ్లి జగన్నాథ రథయాత్ర ను తిలకించలేమన్నారు. గూడూరులో నిర్వహించే రథయాత్రలో పాల్గొనాలని కోరారు. సుమారు ఐదువేల మందికి భోజన ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురు కట్టా మురళీకృష్ణ, యోగా మాస్టర్ రాజ్ కుమార్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం

విశాలాంధ్ర - తిరుపతి : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ విగ్రహప్రతిష్ట, మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం నిర్వహించారు.ఉదయం 8 నుండి 11 గంటల వరకు బింబశుద్ధి కోసం పంచగవ్యాధివాసం నిర్వహించారు. ఇందులో పంచగవ్యాలైన పాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో అభిషేకం చేశారు. అనంతరం పంచగవ్యప్రాసన, వాస్తు హోమం, అకల్మష ప్రాయశ్చిత్త హోమం, రక్షాబంధనం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు , డెప్యూటీ ఈవోలు గుణభూషణ రెడ్డి, వెంకటయ్య, శివ ప్రసాద్, డెప్యూటీ ఈఈ ఆనంద రామ్ తదితరులు పాల్గొన్నారు.

బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : ఒరిస్సాకు చెందిన శివం కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శుక్రవారం బర్డ్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళాన్ని అందించింది.టీటీడీ పరిపాలన భవనంలో ఇందుకు సంబంధించిన డిడిని సంస్థ తిరుపతి ప్రతినిధి రాఘవేంద్ర ఈవో ఎవి ధర్మారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బర్డ్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డప్ప రెడ్డి కూడా పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి

గూడూరులో ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా నాయకులు వందవాసి నాగరాజు అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు ప్రధాన కూడళ్లలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్, సిఐటియు ఆటో యూనియన్, అలాగే టవర్ క్లాక్ సెంటర్, వాటర్ ట్యాంక్ సెంటర్ , జక్కా వెంకయ్య స్వామిక నగర్, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుంద రయ్య నెల్లూరు జిల్లా విడలూరు మండలం, అలగాను పాడు గ్రామంలో సంపన్నుల కుటుంబంలో జన్మించి, తన సొంత గ్రామం లోనే కూలీల కోసం, కూలీల రేట్లు పెంచుకోవడం కోసం, ఉద్యమం చేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి, అదే సంఘం ఈ రోజు వ్యవసాయ కార్మిక సంఘంగా భారతదేశ వ్యాప్తంగా ఏర్పడి కూలీల పోరాటాలకి, భూ పోరాటాలకి నిలయంగా మారిందన్నారు. మారుమూల కుగ్రామంలో పుట్టిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జాతీయ స్థాయిలో నాయకుడుగా ఎదిగి, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ, పార్లమెంట్ కి సైకిల్ లో వెళ్లిన మొదటి వ్యక్తిగాను, దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత గాను గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు మన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. నిరాడంబరం, నిజాయితీగా, నిత్యం దళిత, రైతు, వ్యవసాయ, కార్మికులు, విద్యార్థి, ఉద్యోగులు, మహిళల హక్కుల, కోసం పోరాడి అందరికీ మార్గదర్శకంగా నిలిచిన మహోన్నతుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఆయనకు భారతదేశ వ్యాప్తంగా, వాడవాడలా, గ్రామ, గ్రామాన, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి నివాళులు అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సీపీఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బివి.రమణయ్య, భవన కార్మిక సంఘ నాయకులు పుట్టా. శంకరయ్య, మధు, పామంజిమణి,టి.వెంకటరామిరెడ్డి, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, సురేష్, బి.చంద్రయ్య, ఎల్ఐసి, ఆర్టీసీ, సిపిఎం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : అభివృద్ధి -సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు కళ్ళు లాగా భావించి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేలు పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వైసీపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం కేటాయించారన్నారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని 30 సచివాలయాల్లో 124 పనులకు 6 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముందుగా గూడూరు పట్టణంలోని తొమ్మిదో వార్డు గమళ్లపాలెంలో సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రారంభించారు. అలాగే ఒకటో వార్డులో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం 9వ వార్డు వైసిపి నాయకులు అన్నం మురళి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేను, కమీషనర్ సాయినాథ్ను ఘనంగా సన్మానించారు. అదే విధంగా అంబేద్కర్ నగర్లో ఎన్నో ఏళ్లుగా మహిళలు పడుతున్న అవస్థలను గమనించి నిర్మించిన స్నానపు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాలక్ష్మమ్మ గుడి ప్రాంతంలో కాలువలులేక ఇబ్బం దులు పడుతున్నామని ప్రజలు, నాయకులు తన దృష్టికి తీసుకొచ్చారని, వారి కోరిక మేరకు 7 లక్షల రూపాయల వ్యయంతో కాలువలు, కల్వర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది పూర్తయిన వెంటనే సిసి రోడ్పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. 40 సంవత్సరాల రాజకీయ నాయకుడనిచెప్పుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను చూసి రాజకీయం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సాయినాథ్, నాయకులు అన్నం మురళి, నరసయ్య, అజీజ్ ఖాన్, బాస్కర్ గౌడ్, బిక్కు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు మరువలేం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : అతి తక్కువ వేతనంతో వాలంటర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం గూడూరు రెండవ పట్టణంలోని మాళవ్యా నగర్ లో వాలంటీర్లకు వందనం కార్రక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా సేవకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 50 గృహాలకు ఒక వాలంటీర్ ను నియమించారని తెలిపారు. అతి తక్కువ వేతనంతో వాలంటీర్లు ఉత్తమ సేవలు ప్రజలకు అందిస్తున్నారని, ఎక్కడికి వెళ్లినా వాలంటీర్ల ప్రవర్తనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. గత టిడిని ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు చక్కగా పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, నాయకులు రాజేష్, సువాన్, నరసయ్య కతదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయాలు ముందుకి తీసుకె ళ్తాం: సిఐటియు

విశాలాంధ్ర - బాలాయపల్లి : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు సైన్యంలా పని చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు.శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో బాలాయపల్లిలో అంగన్వాడి స్కూల్ ప్రగణంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా సమాజ మార్పు కోసం అనేక పోరాటాలు చేశారన్నారు.నిరాడంబరవంతమైన జీవితాన్ని గడిపారన్నారు. ఉన్నత పాఠశాలలో చదివేటప్పుడే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొ న్నారు. సహాయ నిరాకరణో ద్యమం, ఉప్పు సత్యాగ్రహం లలో గాంధీజీతో పాటు పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవిం చారన్నారు. జైలులో ఉన్నప్పుడే కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడిందన్నారు. అమీర్ హైదర్ ఖాన్ తో పరిచయం ఏర్పడిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడ య్యాడన్నారు. తనకు వివాహం అయిన తర్వాత పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్న మహో న్నత త్యాగశీలి సుందరయ్య అన్నారు. వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిని కూడా పేదలకు పంపిణీ చేశారు.అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ మజ్జిగ పంపిణీ చేసి మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య,ఎన్. స్వరూప రాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి. రాజగోపాల్ సిఐటియు నాయకులు సుమతి పద్మ సుజాత పోలమ్మ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

మామిడి తూకాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యల

- జిల్లా కలెక్టర్ హెచ్చరిక

విశాలాంధ్ర -చిత్తూరు: ర్యాంప్ యజమానులు తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారులు,ర్యాంప్ యజ మానులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ. రైతులు బాగుం డాలి. ర్యాంపు యజమానులు బాగుండాలని,ఈ దిశగాఅందరూస మన్వయ ంతో ముందు కెళ్లాల న్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే తోతాపురి మామిడి రకము నువిక్రయించాలని తూకం మరియు ధరల విషయంలో రాజీ పడేది లేదని హెచ్చరించారు. తూకాల విషయంలో ఎలాంటి అవకతవ కలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని సంబంధిత ర్యాంప్ లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు తీసు కోవాలని , ర్యాంపులపై ధర్మా రెసిస్టెంట్ షీట్ ను ఉప యోగించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని మధుసూదన్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ వారిచే అన్ని ర్యాంపు ల వద్ద గల తూఖాల ను తనిఖీ చేయాలనన్నారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారులు ర్యాంపు యజమానులు రామ్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ లక్ష్యం

వందో రోజుకు చేరుకున్న అన్న క్యాంటీన్ నిర్వహణదాతలు,నిర్వహాకులకు సన్మానం
సంభరాలు జరుపుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పలమనేరు : పేదల కడుపు కొడుతూ వారి నోటికాడి కూడులాగేయడం వైకాపా పని అయితే పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతోనే తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటీన్లను ప్రారంభించిందని పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. పలమనేరులో అన్నా క్యాంటీన్ ను పునః ప్రారంభించి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద శుక్రవారం ఆ్రా9పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారీగా బాణసంచా పేలుస్తూ కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహణ తోడ్పడిన పలువురు దాతల సేవలను కొనియాడడంతో పాటు క్యాంటీన్ నిర్వాహకులను సన్మానించారు. ఇక యధావిధిగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు ఆర్బిసి కుట్టి, నాగరాజు, సుబ్రమణ్యం గౌడ్ లు ప్రశాంగించారు... పేదల కడుపు నింపే ఓ మంచి కార్యక్రమానికి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అయితే వైకాపా ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని మొదట్లోనే నిర్వీర్యం చేయడం బాధాకరం అన్నారు. పలమనేరులో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, భవిష్యత్తులోనూ ఈ కార్యక్రమం మరింత పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర`మంలో నాయకులు కుట్టి ఆనంద్,మురళి, గణేష్, రెడ్డి శేఖర్, అమరనాథ రెడ్డి,హరి, సుధాకర్, రవి,సుబ్బు, రామూర్తి మరియు పర్వీన్, సుధాకర్, నాగరాజ్, నదీమ్, మురళీకృష్ణ, సుబ్బ నాగయ్య, గోపి,బాబు, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల దారిని ఆక్రమించుకున్నారు.. మా పొలాలకు దారి చూపండి

విశాలాంధ్ర - వి. కోట : మా పొలాలకు దశాబ్దాలుగా వెళు తున్న దారిని చౌడమ్మ, ఆమె కుమా రులు రాజప్ప, అశోక్ లు ఆక్రమించుకున్నారని మేము పొలాలకు ఎలా వెళ్లాలని ఆ దారి వెంబడి పొలాలకు వెళ్లే సుమారు 20 కుటుంబాలకు చెందిన రైతులు తమకు న్యాయం చేయాలంటూ... శుక్రవారం స్థానిక తహసీల్దార్ ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే ఓగు పంచాయతీ పరిధిలోని బసవేశ్వర ఆలయానికి చెందిన సర్వే నంబర్ 283/4 లోని 9 సెంట్ల భూముల గుండా ఓగు, దేవరాజపురం గ్రామాలకు చెందిన సుమారు ఇరవై కుటుంబాల రైతులు పొలాలు, కోళ్ల ఫారాలు వెళ్లే వారని అయితే చౌడమ్మ, ఆమె కుమారులు రాజప్ప, అశోక్ లు గతంలో కూడా దారిలో అటుగా వెళ్లే రైతులను అడ్డగించేవారని ఈ సమస్య ను రెవిన్యూ శాఖ దృష్టికి తీసుకురాగ సర్వేయర్ వచ్చి ఆ స్థలాన్ని దారిగా గుర్తించారని. అయితే ఈ నెల పద్దెనిమిదో తేదీన పైన పేర్కొన్న ముగ్గురు జేసీబి సాయంతో దారిని తవ్వేసి తమ పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా చేశారని న్యాయం కోరుతూ ధర్నా చేపట్టారు.

ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య సాధ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని హెచ్`ఎం వి. అల్తాఫ్ అన్నారు. పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతి తుడుం వారి పల్లెలో శుక్రవారం హెచ్ఎం ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

రాష్టంలో అప్రకటత విద్యుత్ కోతలు: టిడిపి

విశాలాంధ్ర ,-చిత్తూరు: రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కొరత కొనసాగుతున్నాయని టిడిపి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు దేశం నేతలు మోహన్ రాజ్ సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినటువంటి ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్ దేనిని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల పైన 54 వేల కోట్ల అదనంగా విద్యుత్ భారం అవుతుందని చెప్పారు ఒకపక్క విద్యుత్ కోతలు ,మరో పక్క స్మార్ట్ మీటర్లు లతో అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు విద్యుత్ కోతతో అల్లాడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు . ఈ పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్,జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, జీడీ నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్ ,పాల్గొన్నారు.

టీబి వ్యాధిగ్రస్తులకు ఎన్ వి ఆర్ ట్రస్ట్ కిట్లు పంపిణీ



విశాలాంధ్ర - పుంగనూరు: -మండలంలోని చదళ్ళ గ్రామానికి చెందిన ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఎన్.వి.ఆర్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం రోజున ప్రధానమంత్రి యుక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో పేషెంట్స్ కి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పుంగనూరు, చౌడేపల్లి మండలాల్లోని టీబీ వ్యాధిగ్రస్తులకు సుమారు 70 మందికి పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రాం చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికీ రెండు పర్యాయాలు అందించడం జరిగింది, ఇంకా ఒక్కసారి కిట్స్ అందించడానికి మా ట్రస్ట్ సిద్ధంగా ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ సిద్ధార్థ రెడ్డి గారు మరియు ఎన్ వి ఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి ,నరేందర్ రెడ్డి నారాయణరెడ్డి , వెంకట్ రెడ్డి,జైపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, చిన్నా, కిషోర్ రెడ్డి , మరియు పీహెచ్ఈసి సూపర్వైజర్ ఏఎన్ఎం లు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర- పెద్దపంజాణి : పెద్దపంజాని మండలానికి ఖరీఫ్ 2023 కి సంబంధించి వేరుశెనగ కె6 విత్తనాలు 1950 క్వింటాల వేరుశెనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల అగ్రికల్చర్ అధికారి రాఖీ బా తెలిపారు ఆమె మాట్లాడుతూ వేరుశెనగ క్వింటాల్ పూర్తి ధర - 9300 సబ్సిడీ - 3720 రైతు వాటా - 5580 వేరుశనగ 30 కేజీల బస్తా 40% రాయితీ పోను 1674 రూపాయలు రైతు చెల్లించా లని ఆమె తెలిపారు వేరుశెనగ విత్తన కాయలు మండలంలోని ఆర్ బి కే లలో ఇప్పటికె నిల్వ చేశామన్నారు ప్రభుత్వం నుండి పంపిణీ తేదీ ఖరారు కాగానే పంపిణీ చేయడం జరుగుతుంద నారు అలాగే పచ్చిరొట్ట విత్తనాలు అనగా జనుము జీలుగ 50% రాయితీ తో ప్రతి రైతు భరోసా కేంద్రం లో అందుబాటులో ఉన్నాయి జనుము 10 కేజీల బ్యాగు 420 జీలుగ 10 కేజీల బ్యాగు 395 ఉన్నాయని తెలిపారు కావాల్సిన రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి తీసుకోవలసింది గా ఆమె కోరారు.

వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి
చిత్తూరులో ఘనంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం

విశాలాంధ్ర -చిత్తూరు: సేవాతత్పరతతో పని చేస్తున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి కె. నారాయణ స్వామి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విజయవాడ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాలంటీర్లుకు వందనం కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించగా, వర్చువల్ విధానంలో ఈ కార్యక్ర మానికి సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నుండి వీక్షించే ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ సేవాతత్పరతతో పని చేస్తున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అందించే అన్ని సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు.రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టినవేనని, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ వ్యవస్థల ద్వారా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాను అమలు చేస్తున్న తీరును గొప్పగా కొనియాడుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పెన్షన్లు మొదటి రోజునే దాదాపుగా 90 శాతం పంపిణీ చేసిన ఘనత వాలంటీర్లదే అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో భాగంగా స్వయం సహా యక సంఘ మహిళలచే ఏర్పా టుచేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ అం దరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మానికి జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప, ఎం ఎల్ సి భరత్, డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, డిసిసిబీ చైర్మన్ రెడ్డెమ్మ, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పలమనేరు -కుప్పం - మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, జడ్పీ మహిళా స్థాయి సంఘ చైర్మన్ భారతి, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, నగర కమీషనర్ అరుణ, మెప్మా పిడి రాధమ్మ, ఆర్ టిసి ఆర్ ఎం జితేంద్రనాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిన్నారెడ్డి, డి పి ఆర్ సి జిల్లా కో ఆర్డినేటర్ షణ్ముగ రాం, చిత్తూరు పలమనేరు డి ఎల్ డి ఓ లు రవి కుమార్, ఉమావాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు, నాయకులు పెద్దిరెడ్డి, ఎం ఆర్ సి రెడ్డి, కృష్ణ మూర్తి, పెద్ద ఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దకొండమారిలో విషాద ఛాయలు

ముగ్గురు కూలీలు మృతి

విశాలాంధ్ర - చౌడేపల్లి : చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండల ంలోని పెద్ద కొండా మరి గ్రామంలో కూలి పని చేసుకుని జీవనం కడిపేవారు ముని రాజా వెంకటరమణ రవి శు క్రవారం ఉదయం కొండా మారి సర్పంచ్ నాగభూషణం రెడ్డి తన ఇంటి వద్ద నీటి సంపును క్లీన్ చేయడానికి తీసుకెళ్లాడు తన ఇంటి వద్ద సంపులోకి దిగిన వెంటనే ముగ్గురు వ్యక్తులు విద్యుత్ షాక్ తో మరియు విషవా యువు తో సొమ్మసిల్లి పడిపోవడంతో హటావుటిన స్థానిక చౌడేపల్లి ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యాధికారి మృతి చెందినట్లు తెలిపారు ఒకే గ్రామంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి సంఘటన స్థలానికి స్థానిక సీఐ మధుసూదన్ రెడ్డి ఎస్సై రవికుమార్ పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపడుతున్నారు గ్రామస్తులు అంటున్నారు వారం రోజుల్లో గంగ జాతర అత్యంత వైభవం గా జరగాల్సి ఉండగా ఇలాంటి విషాదం జరగడం గ్రామానికి మంచిది కాదని గ్రామ పెద్దలు అన్నారు మృతుల కుటుంబాలు వీధిని పడ్డాయని ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారని వీరిని ఆదుకునే వారే లేరా.
మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చొప్పున మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి అందించారు.

టిడిపి దళిత ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపిస్తాం: భీమినేని చిట్టిబాబు నాయుడు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుంచి రానున్న2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి భారీ మెజారిటీతో గెలిపించి దళిత ఎమ్మెల్యే ని అసెంబ్లీ కి పంపుతామని నియోజకవర్గ బాధ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు.శుక్రవారం పాలసముద్రం మండలంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు పిలుపు మేరకు "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ద్వారా ఇంటింటికి,పల్లె పల్లెకు వెళ్లి సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు.ప్రధానంగా యువతకు ఉద్యోగాలు,మద్యపాన నిషేధం,ఇసుక ,తదితర మేనిఫెస్టోలో చెప్పి ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.వీటన్నికి మించి తెలుగు తమ్ముళ్ళ పై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని అన్నారు. ఎన్ని అరాచకాలు సృష్టించినా కార్యకర్తలు,నాయకులు మొక్కవోని ధైర్యంతో పార్టీ జెండా నే మా అజెండా అంటూ ముందుకెళ్తున్న అందరి నేతలకు పాదాభివందనం తెలియజేస్తు న్నామని అన్నారు.అనంతరం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటి సమస్యల గుర్తింపు పత్రాల్ని చిత్తూరు జిల్లా కార్యాలయం కు ప్రత్యేక వాహనం ద్వార తరలించారు.ఈ వాహన శ్రేణి ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ర్యాలీగా జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా శైలజ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా - శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్ పర్సన్ శైలజ చరణ్ రెడ్డి జన్మదిన సంద ర్భంగా కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనముతో కార్యక్రమం మొదలుపెట్టి పాలకల పంచాయతీ తాళంబేడువారి పల్లి (శెట్టి వారి పల్లి) " సహృదయ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం" నందు కేక్ కట్ చేసి, వృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రయానికి రైస్, స్వీట్స్, పండ్లు అందజేసి, వృద్ధులకు వివిధ రకాల వంటకాలతో భోజనాన్ని పెట్టారు. ఈ సందర్భంగా శైలజ చరణ్ రెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజును ప్రతి సంవత్సరం అనాధ ఆశ్రమం లో గాని, వృద్ధాశ్రమంలో గాని జరుపుకోవడం అలవాటు అని ఈసారి పూతలపట్టు నియోజకవర్గం లో ఉన్న వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గొప్పగా ఎంత ఆడంబరంగా ఎంతోమంది మధ్య జన్మదిన జరుపుకున్నప్పటికీ కూడా అనాధాశ్రమంలో వృద్ధాశ్రమాలలో జరుపుకున్న అనుభూతి వేరని, ఆ సంతృప్తి వేరని శైలజ చరణ్ రెడ్డి అన్నారు దేవుడు దేవుడు ఎక్కడో లేడని మనం చేసే మంచి పనిలో ఉన్నాడని గట్టిగా నమ్ముతాను కాబట్టి ఎవరూ లేని వ్యక్తుల మధ్య, మీకు నేనున్నాను అనే ధైర్యాన్ని కలిగించడానికి ప్రతి సంవత్సరం ఇలాంటి వారి మధ్య పుట్టినరోజు జరుపుకుంటున్నను అని శైలజ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో చరణ్ రెడ్డి, అమర్నాథరెడ్డి, వేణుగోపాల్ నాయుడు, రామమూర్తి, నరేంద్ర, కిట్టు, ఈశ్వర్ నాయుడు, లత, మౌనిక, సహృదయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల కమ్యూనిటీ భవనానికై కలెక్టర్ కు వినతిపత్రం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ లో గాండ్ల సంఘానికి కమ్యూనిటీ భవనానికి జిల్లా కలెక్టర్ సగిలి శన్ మోహన్ కు వినతిపత్రం అందజేశారు శుక్రవారం చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో గాండ్ల సంఘానికి చెందిన నాయకులు మురళి, సంధిల్, అప్పి తదితరులు ఎంఎల్సీ భరత్ ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఆయన ఇరవై లక్షల రూపాయల ను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో భవనం నిర్మాణానికి ఏర్పాటు చేయాలని సూచించారు అదేవిధంగా ఇంత కాలం గాండ్ల సంఘానికి కమ్యూనిటీ భవనం లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అడిగిన వెంటనే స్పందించిన కలెక్టర్ ఇరవై లక్షల రూపాయల ను మంజూరు చేయడంతో జిల్లా కలెక్టర్ కు మరియు చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ కు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమం లో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యం అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య, చంద్రప్రభలపై వేణుగోపాలుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సంతాన వేణుగోపాలుడు పశుపాలకుడైన శ్రీకృష్ణునిగా జీవకోటికి వెలుగును ప్రసాదించే దినకరుడిపై విహరించారు. రాత్రి చంద్రు ప్రభ వాహనంపై భక్తులను కటాక్షించారు. ఉదయం 5గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు, ఆస్థానం, గంట తదితర కార్యక్ర మాలను టీటీడీ. అర్చకులు పూర్తి చేశారు. అనం తరం వేణుగోపాలుడు సూర్యప్రభ వాహనంపై స్వర్ణాభ రాలు, సుగంధ పుష్పాలు, పట్టుపీతాం బరాలతో అలంకరించి శ్రీకృష్ణునిగా భక్తులను అనుగ్ర హించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్ల సమర్పణ అనంతరం అర్చకులు స్వామివారికి దీప, ధూప, నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం 5.30 గంటలకు ఆలయ ఆవరణంలో ఉన్న ఊంజల్ మండపంలో స్వామివారని కొలుదీర్చి అన్నమయ్య సంకీర్తనలతో ఊంజల్ సేవ నిర్వ హించారు. రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో గోవిందనామ స్మరణాలు, భజనలు, కోలాటాలు, గ్రామీణ సంప్రదాయ డ్రమ్ము వాయిద్యాల మధ్య ఊరేగారు. భక్తులు ఇంటింట కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవొ నాగరత్న, ఏఈవో మోహన్, సూపరిం టెండెంట్ రమేష్బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్,కంకణ భట్టాచార్యులు గోపాలాచార్యులు,, దశరథి ,కిరణ్ భట్టాచార్యులు, సుందరవర దాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. -నేడు రథోత్సవం.. బాగంగా ఎనిమిదవ రోజు శనివారం సంతాన వేణుగోపాలుడు. ఉభయ దేవేరులతో రథంపై ఊరే గనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మాడవీధులు, మండవం వీధి, బజారువీధి, తూర్పు వీధి, బ్రాహ్మణ వీధుల మీదుగా రథ యాత్ర కొన సాగనుంది. భక్తుల కర్పూర నీరాజనాలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగనున్నారని ఆలయాధికారి సురేష్కుమార్ తెలిపారు. అదే విధంగా సాయంత్రం' ఊంజల్సేవ, రాత్రికి స్వామి వారు అశ్వవాహనంపై గ్రామ వీధుల్లో ఊరేగుతారని తెలిపారు.

ముఖ్యమంత్రి ఆశయం ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఇవ్వడం

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కలిగిఉండేలా చేయడ మేనని అందులో భాగంగానే మండలంలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇస్తున్నామని ఎంపిపి యువరాజ్ అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని బైరుపల్లి పంచాయతీ, ఓగు పంచాయతీల మధ్య ఆళ్వారుపల్లి క్రాస్ వద్ద ఉన్న యాదగిరి కొండ వెనుక భాగంలోని సుమారు ఒకటిన్నర ఎకరాల ప్రభుత్వ స్థలం లో కొత్తగా లేఔట్ ను నిర్మించడానికి స్థానిక తహసీల్దార్ మురళి, ఆర్ ఐ మోహన్ రెడ్డి, మండల సర్వేయర్ సురేష్ లతో కలసి శ్రీకారం చుట్టారు. సుమారు నూట పదకొండు గృహాలు నిర్మించుకునేందుకు అన్ని సౌకర్యా లతో లబ్ధిదారులకు స్థలాలు అందజే యనున్నట్లు తెలిపారు. ఇదివరకే పట్టాలు పొంది స్థలాల కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులకు శుక్రవారం స్థలాలు చూపించడంతో లబ్ధిదారులు ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి డా, తమిమ్ ఖాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్నాయ్ ముఖ్యమంత్రికి చెడ్డపేరు తేకండి

- రెవెన్యూ సిబ్బందికి ఎంపీపీ హితవు

విశాలాంధ్ర - వి. కోట : మరో ఏడాది లో సాధారణ ఎన్నికలు రాబోతున్నాయి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఎవరూ వ్యవహరించకూడదని. రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి పట్ల మంచిగా ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయాలని రెవెన్యూ శాఖ ను కోరుతూనే కొంత మంది సిబ్బంది తీరు మార్చుకోవాలని ఎంపీపీ యువరాజ్ హితవు పలికారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ లో రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందజేయాలనే సంకల్పం తో పని చేస్తోందని పేర్కొన్నారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, అలాగే వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజల నుండి ఏమీ ఆశించకుండా అవినీతికి తావివ్వక పనిచేయాలని అన్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు జరిగే స్పందన కార్యక్రమంలో సిబ్బంది హాజరు కావాలని సూచించారు. విధుల నిర్వహణ సమయంలో సిబ్బంది ఖచ్చితంగా యూనిఫాం ధరించాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళి, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీ, ఎం ఆర్ ఐ మోహన్ రెడ్డి, వీఆర్వో లు, వీ ఆర్యేలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

గంగ జాతర సందర్భంగా భక్తి పాటలు కార్యక్రమం

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండల కేంద్రంలో ఈనెల 30 తేది జరుగు పాలే టమ్మ గంగ జాతర సందర్భంగా మన సం స్కృతి కళా సంస్థ తిరుపతి మరియు శ్రీదేవి కళా వేదిక ఐరల వారి ఆధ్వర్యంలో 30వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంట లకు 108 పాటలు కార్యక్రమం జానపదాలు మరియు భక్తి పాటలు కార్యక్రమం జరుగుతుందని మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట్ట రెడ్డప్ప రెడ్డప్ప, మరియు జీను రాజశేఖర్ పాలేటమ్మ ఆలయ ధర్మకర్త బాలాజీ తో మాట్లాడారు. అంతరించిపోతున్న గ్రామీణ జానపద కళలను సంప్రదాయాలను కాపాడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు, కళాభిమానులు, కళాకారులు, కళాపో షకులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంట్రాక్టుల కోసమే సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం

ప్రాజెక్టుల పేరుతో రైతులను మోసగించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి!
టిడిపి బిసిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ ఆరోపణ!

విశాలాంధ్ర - పుంగనూరు: -పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సీవీ రెడ్డి నివాసంలో పార్టీ ముఖ్య నేతలు శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ గురువారం రోజున వైసీపీ నేతలు మా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుటుంబంపై అసత్యాలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు వారు చేసిన వ్యాఖ్యలును ఖండిస్తున్నామన్నారు పుంగనూరు నియోజకవర్గపరిధిలో రెండు ప్రాజెక్టులు తంబాలపల్లి నియోజకవర్గంలో ఒక ప్రాజెక్టు రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి కి సంబంధించిన పి ఎల్ ఆర్ సంస్థ నిర్మాణం చేస్తున్నది వాస్తవమేనని ఈ మూడు ప్రాజెక్టులు అక్రమంగా చేస్తున్నారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తప్పు పట్టడం జరిగిందని రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అంత ఈ విషయం తెలుసు అన్నారు నిన్నటికి మొన్న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈ ప్రాజెక్టులు అక్రమం అని రాష్ట్ర ప్రభుత్వానికి విధించిన నూరుకోట్ల పన్ను నుండితక్షణమే కృష్ణా బోర్డుకు 25 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు దీనిపైన పీలేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మీడియాలో మాట్లాడితే వైసీపీ నేతలు వణుకుతూ మీడియాలో ఇష్టానుసారంగా మా నాయకుడి కుటుంబంపై వ్యక్తిగత దూషణలు చేయడం జరిగిందన్నారు నల్లారి కుటుంబం ఆనాటి భారత దేశ ప్రధాని ఇందిరా గాంధీ నేతృత్వంలో నల్లారి అమర్నాథ్ రెడ్డి మంత్రిగా ఉంటూ దేశంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు అంతేగాక ఆయన కుమారుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసి ఎటువంటి ఆరోపణ లేకుండా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత వారి కుటుంబానికి దక్కుతుందన్నారు అటువంటి కుటుంబం పై వ్యక్తిగత దూషణ చేసే వారిని ప్రజలే దోషులుగా చూడడం జరుగుతుందన్నారు గతంలో రాష్ట్ర మంత్రివర్యులుగా ఉన్న ప్రస్తుత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగునూరు ప్రజల దాహార్తి తీరుస్తామని పుంగమ్మ చెరువులో వరల్డ్ బ్యాంకు నిధుల నుండి దాదాపు 33 కోట్లతో మంత్రికి చెందిన పి ఎల్ ఆర్ కంపెనీ ద్వారా సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం చేయడం జరిగిందని నిర్మాణం పూర్తయి దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్న పట్టణంలో ఒక చుక్క నీరైన ప్రజలకు అందిం చారా అంటూ విమర్శించడం జరిగింది కేవలం కాంట్రాక్ట్ కోసమే సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని వరల్డ్ బ్యాంకుకు మున్సిపాలిటీ నిధుల ద్వారా ఇప్పటికీ అప్పు చెల్లించడం జరుగుతుందన్నారు ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టు వలన అనేక గ్రామాలు ముప్పుకు గురవుతున్నాయని వారందరికీ ఎక్కడ కూడా భూములు చూపించకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదన్నారు భూములు కోల్పోయిన రైతులకు ఏ ఒక్కరికి పరిహారం చెల్లించలేదన్నారు ఆ ప్రాజెక్టుల నిర్మాణం వలన ఎన్ని ఎకరాలకు నీరు అందుతుందో ప్రాజెక్టు వలన కలిగే లాభాలను వారి పార్టీకి చెందిన పత్రికలో కూడా ప్రజలకు తెలిపిన పాపాన పోలేదన్నారు ఇన్ని అక్రమాలు చేస్తూ ప్రాజెక్టులు నిర్మాణంతో రైతులను నట్టేట ముంచిన రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభివృద్ధిని టిడిపి నాయకులు అడ్డుకుంటున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పట్టణంలో వేసిన రోడ్లు మాత్రమే ఉన్నాయని వైసిపి నాయకులు ఒక్క రోడ్డు కూడా వేసిన పాపాన పోలేదన్నారు గుంతలుకు ప్యాచులు వేసిన సందర్భమే లేదన్నారు రైతులకు పరిహారం చెల్లించే వరకు మా పార్టీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచం ద్రారెడ్డి నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేశారు ఏ అభివృద్ధి లేకుండా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ సంవత్సరకాలంలోనైనా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి చేసి ప్రజామన్ననాలను పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆసూరి బాలాజీ సుబ్రహ్మణ్యం రాజు సివిరెడ్డి పోలీస్ గిరి మాధవరెడ్డి దేశాది ప్రకాష్ చదల వెంకటరెడ్డి కేశవ మూర్తి చంద్ర భీముగానుపల్లి రమణ ఐటీడీపీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేతనానికి తగిన పనిచేయాలి

- పిడి శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:-ఎండ తీవ్రతను తట్టుకొని వేతనానికి తగిన పని చేయాలని ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు మండలంలోని వివిధ గ్రామా ల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులు శుక్రవారం ఎంపీడీవో త్రివిక్రమరావు అధ్య క్షతన తిరుపతి జిల్లా ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసా ద్ పరిశీలించారు. మండలంలోని కొత్తపాళ్యం గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు, కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు జరుగుతున్న పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నది ఉదయం పూట పనులు చేసుకుని ఇంటికి వెళ్లాలన్నారు, కూలీలకు చెల్లిస్తున్న వేతనానికి తగిన పని చేయాలన్నారు, వంద రోజులు పనులతో జీవన విధానం మెరుగుపడుతుందన్నారు, ఆయ న పర్యటించి ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తది తర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకు న్నారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండవేడిమికి గురి కాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకా లంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు.కూలీలకు ఉపాధి హామీ పనులు ఎంతగానో తోడ్పడు తాయన్నారు. కార్యక్రమంలో ఎపిడిఓ ప్రేమ్ కుమార్, ఏపీవో భానుప్రియ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సహించడం అభినందనీయం : ఎంఈఓ



విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను దాతలు ప్రోత్సహించడం అభినందనీయం మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు శుక్రవారం ప్రజాప్రగతి ట్రస్ట్ చైర్మన్ ఎం శ్రీనివాసులు వారి బృం దంతో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పేద విద్యార్థులకు ప్రోత్సాహాల బహుమ తులు అందించారు.ఈ సందర్భంగా ప్రజాప్రగతి ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు పదో తరగతిలో మంచి ప్రతిభ కనపరచడం హర్షదాయకమన్నారు, చదువులో ప్రతిభ చూపు తున్న విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి వెళ్లాలని కోరారు మండలంలోని జడ్పీ హైస్కూల్లో ప్రతిభ కనబ ర్చిన బాలికలకు బహుమతులు అందించారు 2023-24 విద్య సంవత్సరంలో పదో తరగతిలో బాలికలుకు మొదటి బహుమతి వాచ్, రెండవ బహుమతి ల్యాప్ టాప్ బ్యాగ్, మూడో బహుమతి కింద క్యారియర్లను 6 మంది విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్ విజయకుమారి ప్రజా ప్రగతి సిబ్బంది ఏ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర -నాయుడుపేట : నాయుడుపేట పట్టణం నందు నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనమును శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరిశీలించారు.నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఐదున్నర కోట్ల నిర్మాణ వ్యయంతో, 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రి భవనాలను తలదన్నే విధంగా ఈ ఆస్పత్రి నిర్మాణం ఉంటుందని తెలిపారు. దీని నిర్మాణం సెప్టెంబర్ కల్లా పూర్తి చేసి ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ అమర్నాథ్‌తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నందు అందు తున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలిం చారు. వైద్యం పొందుతున్న రోగు ల వద్దకు నేరుగా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవల పట్ల వారు సంతృప్తి చెందు తున్నార, లేదా అన్న విషయాన్ని స్వయంగా వాకబు చేశారు. అనం తరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తమ ప్రభు త్వం విద్య ,వైద్యం, వ్యవసా యం తోపాటు మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా ప్రతిపక్షాలకు ఇది కనిపిం చడం లేదా అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట నాయుడుపేట సి. హెచ్.సి సూపరిటెండెంట్ అమ ర్నాథ్,వైద్యులువెంకటరత్నం,వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ కటికం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి,స్థానికకౌన్సిలర్లు,వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలు పేదోళ్లను అవమానించడమే

విశాలాంధ్ర- సత్యవేడు: అమరావతిలో ప్రభు త్వం సెంట్ స్థలం కేటాయిం చడం సెవాలను పూడ్చడానికా అంటూ టీడిపి జాతీయ అధ్య క్షులు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానిం చడం పేదోళ్లను అవమానించడమేనని సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీ నర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సెంటు స్థలం పేదోళ్లను పూడ్చడానికి అంటూ చంద్రబాబు వ్యాఖ్యా నించడంపై శుక్రవారం స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద పలువురు వైఎస్ఆర్సిపి నేతలు నిరసన వ్యక్తం చేశారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు,మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదిత రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సుశీల్‌కుమా ర్‌రెడ్డి మాట్లాడుతూ అమరావతి రాజధాని నడిబొడ్డున 30 లక్షల మంది పేద వర్గాలు అందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించడం జరి గిందన్నా రు.ఇంటి పట్టాలు సైతం మహిళల పేరుతోనే రిజిస్టర్ చేయించి నట్టు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఇల్లు నిర్మించుకో వడానికి రాజధాని ప్రాం తంలో సెంటు భూమి సరిపోతుందన్నారు.అయితే చంద్రబాబు నాయు డు అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించడం జీర్ణించుకో లేక సవాలు పూడ్చడానికా అంటూ వ్యంగాస్త్రాలు సందించడంపై మండిప డ్డారు. చంద్రబాబు వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తు న్నామన్నారు.మండల వైఎస్ఆర్సిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూడు రాజధానిలో అమరావతి ఒకటిగా కొనసాగుతుం దన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ మండల సలహా సంఘ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,వైయస్ఆర్ సీపీ నేతలు పునీత్‌కుమార్, శ్రీనివాసు లురెడ్డి,ఎంపీరవి,శ్రీధర్‌రెడ్డి,టెంకాయకిష్టయ్య,సెంథిల్‌కుమార్,సురేష్ కుమార్,రాబిన్,ఆరూరు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యా నాయన చేసిన పనిలే కనిపిస్తున్నాయి



బాలాయపల్లి - విశాలాంధ్ర :గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త, జిల్లా పార్టీ అధ్యక్షులు, కమ్యూనిటీ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో మండలంలోని యాచవరం గ్రామంలో చెంచు ఓబులు మాట్లాడుతూ అయ్యా (మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నేదురుమల్లి జనా ర్ధన్ రెడ్డి) మీ నాయన చేసిన పనులే నేటికీ బాలాయపల్లి మండలంలో కనిపి స్తున్నాయని చెప్పారు. మండలంలో ప్రతి పల్లె కు రోడ్లు వేసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఘనత నేదురుమల్లిది అని చెప్పారు . అంతేకా కుండా సమస్య వచ్చిం దంటే నేను ఉన్నాను అంటూ పలికే మహానుభావుడు. ఆయన ఈ లోకంలో లేకపోవడంతో పేద ప్రజలు అనేక సమస్యలతో అల్లాడుతు న్నారయ్యా రాత్రి అయితే దోమలు, చినుకు పడితే మురుగుడు వాసన పట్టించుకునే వారు లేరని ఉద్వేకానికి గురైనారు. చెరువు గండి పూడ్చే వారే లేరు:-మండల ములోని రామాపురం గ్రామంలో చెరువు గండిపడి మూడేళ్లు పూర్తవుతున్న పట్టించుకునే వారి లేరని రైతులు నేదురుమల్లి దృష్టికి తీసుకు వచ్చారు. చెరువు కింద మాగానిలో పంటలు వేసుకుని మూడేళ్లు అవుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాలులో పంటలు పండితే మా గ్రామంలో పంటలు పండే పరిస్థితి లేదని చెప్పారు. ఇక పక్కా గృహాలు నిర్మించుకున్నాం ఒక్క బిల్లు కూడా రాక కార్యా లయాలు చుట్టూ తిరిగి అలిసిపోయామని పక్క గృహాల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పిల్లలను బడికి పంపించాలంటే భయం భయం గా పంపించాల్సిన పరిస్థితి ఉందని చినుకు పడితే స్కూల్ పైన ఉన్న విద్యుత్ తీగల వలన షార్ట్ సర్క్యూట్ గోడలకి వచ్చి పిల్లలు విద్యుత్ షాక్‌కి గురవు తున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆటోలకు ఈ చలన రద్దు చేయాలి

26న ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ముట్టడికి పిలుపు : ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక బైరాగి పట్టెడ. ఏఐటియుసి కార్యా లయము నందు నగర ఆటో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం ఎస్. సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథు లుగా సిపిఐ. జిల్లా కార్యదర్శి పి .మురళి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ .శివ హాజరై మాట్లాడుతూ నగరంలో వా హన దారుల మీద పోలీసులు ఇస్తారంగా ఈ చలానా పెనాల్టీలు విధిస్తున్నారు నిత్యము రద్దీ ప్రాంతాలలో ఉన్న ఆటోలకు రోజు వేలల్లో చలానాలు రావడంతో ఆటో నడపాలంటే డ్రైవర్లు అదలిపోతున్నారు ప్రయాణికులకు అనుకూలంగా ఆటో స్టాండ్లు ఉంటాయి గాని ఎక్కడో ఊరు చివరన ఉండవు కదా 2018 నుండి ఇప్పటివరకు ఈ చలానాలు సుమారు 12 కోట్ల రూపాయలు పైనే పెండింగ్ ఉన్నాయంటే ఎన్ని కోట్ల రూపా యలు డ్రైవర్ల నుండి ముక్కు పిండి వసూలు చేసుకున్నారు దీన్ని బట్టి అర్థమవుతుంది గతంలో ప్రైవేట్ ఫైనాన్సర్లు ఇదేవిధంగా రోడ్లమీద నిర్దాక్షణంగా వాహనాలను ఆపి డబ్బులు కట్టించుకునేవారు లేకపోతే వాహనాలను తీసుకెళ్లేవారు ఇప్పుడు పోలీసులు అదేవిధంగా రోడ్లమీద వాహనాలను ఆపడమేకాక సీజ్ చేస్తున్నారు అసలే కరోనా కారణంగా రెండు సంవత్సరాలకు పైగానే వాహనాలు నడపక తీసుకున్న ఫైనాన్స కంతులు చెల్లించలేక ఇబ్బందులు పడుతుంటే మునిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ట్రాఫిక్ పోలీసుల విధానం ఉందని ఆటోలు నడపాలంటే డ్రైవర్లు ఆదలిపోతున్నారు అందుకే ఈనెల 26 తేదీన నగరంలోని ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ఏపీ బాల. ఎం .వెంకటేష్ బ్లిస్ కృష్ణ . ఖాదర్ బాషా.మురళి. పార్వతి. శేఖర . తదితరులు పాల్గొన్నారు.

జూన్ 6న చలో విజయవాడకు తరలిరండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతార రాధాకృష్ణ పిలుపు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈరోజు ఉదయం 11 గంటలకు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రావాల్సినటువంటి క్లెయిమ్స్ 2018 పెండింగ్లో పెట్టడం జరిగింది ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా పార్లమెంటు సాక్షిగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు 1% వసూలు చేసి వెల్ఫేర్ బోర్డులో జమ చేయడం జరిగింది అలాగే ప్రతి భవన నిర్మాణ కార్మికుడు 110 రూపాయలు బ్యాంక్ చలానా కట్టి లేబర్ ఆఫీసులో కార్మికుడిగా గుర్తింపు కార్డు తీసుకోవడం జరిగింది రిజిస్ట్రే షన్ చేసుకున్న కార్మికులు ఈ రాష్ట్రంలో 22 లక్షలకు పైగా నమోదు కాబడి ఉన్నారు. వారికి మేటర్నిటీ బెనిఫిట్ గాని యాక్సిడెంట్ మ్యారేజ్ గిఫ్ట్ అనారోగ్యంతో చనిపోయిన ఇవన్నీ ఆపేయడం జరిగింది 32 రకాల పని చేసే కార్మికులకు ఇన్ని సంక్షేమ పథకాలు ఉన్న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పసల వారి ఉద్యమాలు ద్వారా పోరాడి సాధించుకొనుట సంక్షేమ బోర్డు నిధులను వైయ స్సార్ ప్రభు త్వం తన రాజకీయ లబ్దికోసం నవరత్నాలకు మళ్లించుకోవడం జరిగింది మరపక జీవో నెంబర్ 17 పెట్టి కొట్లాది రూపా యలు దారి మళ్ళించడం జరిగింది అయ్యా జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోండి మా సంక్షేమ బోర్డులు ఉన్న డబ్బులు జమ చేయకపోతే ఇప్పుడు కార్యక్రమాలు తూతూ మంత్రంగా చేస్తున్నాం భౌసత్య కారు చరణ రూపొందిం చుకోబోతున్నాం నీ ప్రభుత్వాన్ని కోలదేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారు భవన నిర్మాణ కార్మికులని తెలియ జేస్తున్నాం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ రేపు నెల ఆరవ తేదీ భవన నిర్మాణ కార్మి కులు మన సమస్యల కొరకై ఇసుక స్టీలు సిమెంటు ధరలు తగ్గించాలని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని 55 సంవత్సరాలు నిదని కార్మికుడికి మూడు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఇతర రాష్ట్రాల మాదిరిగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర అంశాల పైన చలో విజయవాడ ముట్టడి కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు చంద్రశేఖర్ రెడ్డి శ్రీనివాసులు రవి చంద్రబాబు కార్తీక్ తదితరులు హాజరైనారు.

'ఉపాధి' ని సద్వినియోగం చేసుకోండి : ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర-తొట్టంబేడు: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పథక తిరుపతి జిల్లా సంచాలకులు శ్రీని వాస ప్రసాద్ సూచించారు. తొట్టంబేడు మండలం తొట్టంబేడు పంచాయతీ పరిధిలో జరు గుతున్న వరవ కాలువ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పనులను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయన్నారు. గ్రామీణ ప్రజలు ఆర్థిక ప్రగతి సాధించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. ఉపాధి పనులు చేసే వారికి రోజు కూలీ కనీసం రూ.272లు తగ్గకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి క్షేత్ర సహాయకుడు తనకు ఇచ్చిన లక్ష్యం చేరక పోతే చర్యలు తప్పవన్నారు. ఉపాధి సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈయన వెంట ఏపీడీ ప్రేమ్ కుమార్,ఏపీవో సుజాత, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

పారదర్శకతతో పనులు చెయ్యాలి

విశాలాంధ్ర - ఏర్పేడు : కందాడు, ముసలి పేడు పంచాయతి ల యందు ఉపాధి హామీ పనులను ఓంబుడ్సమెన్ శ్రీ రాసారాయుడు తనిఖీ చేసి పలు సూచనలు చేయడము జరిగినది. పంచాయతి నందు జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఉపాధి హామీ పనులు కలిపిస్తూ వారి జీవన ప్రమాణలను పెంపోందించాలని భూములు కలిగి ఉన్న ప్రతీ షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతుల, చిన్న, సన్న కారు రైతులు పండ్ల తోటల పెంపకము, పూల తోటల పెంపకము ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టుకుంటే వారి పొలాలలోనే చెట్లను సంరక్షన చేసుకొంటే వేతనాలు, మెటీరియల్ పేమెంట్ లు మూడు సంవత్సరాల పాటు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రయోజనాలు పొంద వచ్చునని, అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతము సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం పొంద వచ్చునని, చిన్న సన్న కారు రైతులు 90శాతము సబ్సిడీ తో డ్రిప్ సౌకర్యం పొందవచ్చునని ఈ అవకాశమును రైతులందరు సద్వినియోగం చేసుకొని నీటి యాజమాన్యం ని పాటించాలని ఓంబుడ్సమెన్ శ్రీ రాసారాయుడు పిలుపుని చ్చారు.మండలములోని అందరి ఎస్సీ ఎస్టీ జాబ్ కార్డులు సర్వే చేసి పని కోరుకున్న వారికి విరివిగా పనులు కలిపించాలి, అలానే పనికి వచ్చుటకు సిద్ధము గా ఉండి జాబ్ కార్డులు లేని వారికీ జాబ్ కార్డులు మంజూరు చేయాలని, కూలీలందరికి సురక్ష బీమా ద్వారా 20 రూపాయలకే 2 లక్షల ప్రమాద బీమా, జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా 436 రూపాయలతో జీవిత బీమా సౌకర్యం ప్రతీ కూలీ పొందేటట్లు ఉపాధి హామీ ఉద్యోగులు కృషి చేయాలనీ ఓంబుడ్సమెన్ శ్రీ రాసారాయుడు కోరారు.

హేతులంటే బాబుకు ఎందుకంత కక్ష

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం చంద్రబాబు నాయుడుకు ఇష్టం లేకనే అడుగున పేదలపై వివక్ష చూపుతూ బాబుకు పేదలంటే ఎందుకు అంత కక్షయని సురుటిపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నిరసన తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు సొంతింటి కల నెరవేర్చడానికి అందిస్తున్న పథకాన్ని పేదలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వినుత కోటాకు పవన్ కల్యాణ్ అభినందన

విశాలాంధ్ర-తొట్టంబేడు: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అభినందించారు. పవన్ కల్యాణ్ సూచనల మేరకు వినుత కోటా, ఆమె భర్త చంద్రబాబు, చిందేపల్లె వాసులు హైదరాబాదులో శుక్రవారం కలిశారు. వినుత కోటా ఏర్పేడు మండలం చిందేపల్లె సమస్యను పవన్ కల్యాణ్ కు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చిందేపల్లె వాసుల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. చిందేపల్లె వాసులకు అండగా నిలిచిన వినుత కోటాను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇదే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని వినుతకు పవన్ కల్యాణ్ సూచిం చారు. అవసరమైతే చిందేపల్లెకు తాను వస్తానని చెప్పారు. చిందేపల్లె వాసులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అనం తరం వినుత కోటా, కోటా చంద్రబాబుతో ప్రత్యేకంగా 45 నిమిషాల పాటు సమావేశమయ్యారు. శ్రీకాళహస్తి నియోజవర్గంలో జనసేన పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై చేస్తున్న పోరాటాలు, అధికార పార్టీ వినుత కోటాపై ఇదివరకే పెట్టిన అనేక అక్రమ కేసుల గురించి, దాడులు గురించి వివరంగా తెలుసుకున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేలా వ్యూహాత్మకంగా నియోజకవర్గంలో పని చేయాలని సూచించారు. జనసేన పార్టీ గెలవడానికి ఎలా ముందుకు వెళ్ళాలనే విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనేక సలహాలు, సూచనలు వినుత, భర్త కోటా చంద్రబాబుకు అధినేత తెలియజేశారు. బలంగా పోరాట స్ఫూర్తిని కొనసాగించి ప్రజలకి అండగా నిలబడాలన్నారు. జనసేన పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ గారు భరోసా ఇచ్చారు. అధినేత ఇచ్చిన అన్ని సూచనలు, సలహాలు పాటించి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలుపే ధ్యేయంగా మరింత ఉత్సాహంతో ముందుకు వెళతామని వినుత ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు తెలియజేశారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ కాల్వ బసంతి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ 27వ వార్డు టీడీపీ కౌన్సిలర్, చిత్తూరు పార్లమెంటు తెలుగు మహిళ కార్య నిర్వహక కార్యదర్శి కాల్వ బసంతి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న నగరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్.అనంతరం నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి గాలి భానుప్రకాశ్ ఆధ్వర్యంలో పూలమాల దుశ్శాలవతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి, జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీఅధ్యక్షుడుజీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్. ధనపాల్, పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రతాపరాజు, ఆనంద్, షణ్ముగ రెడ్డి,మాధవ నాయుడు,ఈశ్వర్ యాదవ్, హామీద్ భాష,ప్రసాద్, బాబు నాయుడు,కృష్ణ కుమార్, శ్రీనివాసులు,లక్ష్మి పతి, నాగరత్న, రజిని, మోహన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలుగు ఇండ్లు దగ్ధం

సర్పంచ్ చేతుల మీదగా 5000 / డబ్బులు నిత్యవసర సరుకులు పంపిణీ



విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం: యర్ర వారి పాళెం మండలం లోని ఎస్టీ కాలనీలో ఈరోజు మధ్యాహ్నం నాలుగు పూరీలు అగ్నికి ఆహుతయ్యాయి.. మిట్ట మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిప డటంతో చుట్టుపక్కల వారు భయాం దోళనలకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమా దంలో నాలుగు పూరిల్లు,ద్విచక్ర వాహనం, ఇంటిలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సకాలంలో చింతగుంట ఎస్టీ కాలనీలో ఇల్లు కాలిపోయిన బాధితులకు చింత కుంట సర్పంచ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, వంటసామాగ్రి,ప్రతి ఇంటికి 5000 రూపాయలు డబ్బులను అందజేశారు అదే విధంగా ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం అందేటట్లు చూస్తామని తెలిపారు..ఈకార్యక్రమంలోబాబి,చింటూ,ఎమ్మార్వో,,వీఆర్వో,,ఆర్ఐతదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



యల్లంపాటి కోటేశ్వరబాబుకు 'అశ్వం' అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వర బాబుకు అశ్వం అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాదులోని తెలంగాణ సరస్వద పరిషత్ లో ఈ నెల17వ తేదీ బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కోటేశ్వరబాబుకు ఈ అవార్డు అందజేశారు. యల్లంపాటి కోటేశ్వరబాబు చేస్తున్న సామాజికసేవను గుర్తించి వే ఫౌండేషన్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వారు సంయుక్తంగా అశ్వం నాయకత్వ యువస్ఫూర్తి అవార్డు ఇచ్చారు. కోటేశ్వరబాబు ఈ అశ్వం అవార్డును ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వర రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంక య్య ,తెలుగు సినీ హాస్య నటులుగౌతంరాజు, ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్, రాజ్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కాగా అశ్వం అవార్డు అందుకున్న కోటేశ్వరబాబును పలువురు అభినందించారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం దేవదాయశాఖ కమిషనరు సత్యనారాయణ దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈయనకు సువథ మండపం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయ అభివృద్ధి పనులు గురించి కమిషనరు సత్యనారాయణ ఆరా తీశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పలు అంశాలపై కమిషనరుతో చర్చించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. మాస్టర్ ప్లాన్ అమలుకు భూ సేకర ణలో ఒక భవనం మాత్రమే మిగిలిపోయిందన్నారు. ఈ సమస్య పరిష్కరించి మాస్టర్ ప్లాన్ పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయం వద్ద నాలుగు ఇళ్ల భూసేకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. గంగమ్మ గుడి ఆధునీకరణకు ఒక ఇల్లు సేకరించి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వీటికి పరిహారం మంజూరు చేయాలని కోరారు. ప్రసన్న వరదరా జస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేసేలా సహకారం ఇవ్వాలని కోరారు. కాగా దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ఆలయ ఇంజనీర్లతో చర్చించి ఆలయ పరిధిలోని అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా ప్రతిపాదనలు ఇవ్వాలని... దేవదాయ శాఖ కార్యాలయం నుంచి అనుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, డీఈ శ్రీనివాస్ రెడ్డి, నాగభూషణం, ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, రాజేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం పూర్వజన్మ సుకృతం

ఎంఎల్ఏ చెవిరెడ్డి పిఏ డాక్టర్ గుర్రాల శ్రీనివాసులు

విశాలాంధ్ర - చంద్రగిరి: సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆల యంలో భక్తులకు అన్నదానం చేసే అవకాశం లభించడం తమ పూర్వజన్మ సుకృ తంగా భావిస్తు న్నామని ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పిఏ డాక్టర్. గుర్రాల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన అమ్మవారి ఆలయంలో తన కుటుంబ సభ్యులు గుర్రాల జ్యోతి శ్రీనివాసులు, గుర్రాల మిథున్, గుర్రాల తరుణ్ తో కలసి భక్తులకు అన్నదానం చేశారు. చంద్రగిరి గ్రామదేవతగా భక్తుల కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి భక్తులకు అన్నదానం చేయడం సంతృ ప్తిని స్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆలయ పాలక మండలి సభ్యుడు శమరపాకు వేమారెడ్డి సారెను స్వీకరించి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పసల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడుద్దాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నేటితరం కమ్యూనిస్టులు పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడవాలని సీపీఎం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం లోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ అంటరానితనం, భూర్జువా విధానాలకు వ్యతిరేకంగా తన సొంత గ్రామం, సొంత ఇంటినుంచే పోరాటం సలిపిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు సుందరయ్యని కొనియాడారు. తన సిద్ధాంతాలు, భావాలతో భావితరాలకు ఆదర్శంగా నిలిచారంటూ కీర్తించారు. ఈ కార్యక్రమంలో గంధం మణి, షరీఫ్, పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, రాజా తదితరులు పాల్గొన్నారు.

పేదలంటే బాబుకు ఎందుకంత కక్ష

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం చంద్రబాబు నాయుడుకు ఇష్టం లేకనే అడుగున పేదలపై వివక్ష చూపుతూ బాబుకు పేదలంటే ఎందుకు అంత కక్షయని సురుటిపల్లి దేవస్థానం డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నిరసన తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు సొంతింటి కల నెరవేర్చడానికి అందిస్తున్న పథకాన్ని పేదలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తున్నదనివిమర్శించారు.ఈకార్యక్రమంలోవైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అంతు చిక్కని మిస్టరీ మంటల బోగోతం

- శుక్రవారమూ మంటలు చెలరేగి బట్టలు దగ్ధం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామంలో జరుగుతున్న మిష్టరీ మంటలు అంతు చిక్కలేదు. శుక్రవారం కూడా ఓ ఇంటిలో పాత్రలో వేసి బాత్రూం ముందర ఉంచిన వరలక్ష్మికి చెందిన బట్టలు ఉన్నఫలంగా మంటలు అంటుకున్నాయి. గురువారం సాయంత్రం పశువుల పాకలో పాలు పిండుతున్న ప్రసాద్ రెడ్డి ఇంటిలో మంచానికి మంటలు అంటుకొని మంచం తలభాగం, బెడ్డు కాలిపోవడంతో అప్రమత్తమైన వారు మంటలు అదుపు చేసి ఇంటిలోనే బట్టలన్నీ బయటపడవేశారు. పక్కనే ఉన్న రవికుమార్ రెడ్డి ఇంటిలో మంటలు చెలరేగి బట్టలు కాలాయి. అనూహ్యంగా చెలరేగుతున్న ఈ మంటలతో గ్రామస్థులుకు రేయింబవళ్ళు నిద్రలేక భయాందోళన చెందుతున్నారు. మా గ్రామానికి ఏమైందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మిస్టరీ ని చేదించటానికి 5 మంది పోలీసులు, 18 మంది సచివాలయ పోలీసులతో గస్తీ ఏర్పాటు చేసి పదేపదే మంటలు కొనసాగుతున్న ఇండ్లలో ఒక్కొక్కరి ఇంటిలో ఒక మహిళ సచివాలయ పోలీసులును ఏర్పాటు చేశారు. ఐదు మంది పోలీసులను గ్రామ పొలిమేలనో కాపలాగా ఉంచారు. గ్రామ ప్రధాన కూడలి పొలిమేర లల్లో పోలీసులు 18 సీసీ కెమె రాలు అమర్చి పహారాకాస్తున్నారు. గురువారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెం దిన కెమికల్ ఇంజనీర్ ప్రొఫెసర్ శరత్ బాబు ఎన్విరాన్మెంటల్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ దామోదరం కాలిన దుస్తులు, ఇంటి పరిసరాలను పరిశీలించారు. మిష్టరీ మంటలు కారణాలు తెలియక ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపిన శాంపుల్స్ ఫలితాలు వచ్చిన పిదపే ఈ మంటలు వ్యాపించ టానికి కారణాలు తెలుస్తాయని తెలిపారు. వీరితోపాటు ఉప తహసిల్దార్ ఈశ్వర్ రెడ్డి,ఇడిటి మోహన్ రెడ్డి,విఆర్ఓ లు విష్ణు,కిరణ్,సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.